క్లుప్తంగా

ప్రభుత్వ కళాశాలలోనే చేరండి



మద్నూర్: ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తున్నందున ఇంటర్‌లో ప్రభుత్వ కాలేజీల్లోనే తమ పిల్లలను చేర్పించాలని లెక్చరర్లు విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇళ్లకు స్థానికంగా ఉన్న రాంసుఖ్ బాల్‌ముకుంద్ ఇనాని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన లెక్చరర్లు వెళ్లి ప్రచారం నిర్వహించారు. మండలంలోని మేనూర్‌లో కళాశాల లెక్చరర్ గంగాధర్ విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలలో లభిస్తున్న కోర్సులు, ఫ్యాకల్టీపై వివరించారు.

రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా ఇవ్వాలి



బీబీపేట: రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) సభ్యులు మంగళవారం తహసీల్దార్ నర్సింలుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్లూరి రాజలింగం, పరశురాం, బోలేశ్వర్, విష్ణు, శ్రీనివాస్, గణేష్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

టార్పాలిన్ కవర్ల పంపిణీ



సదాశివనగర్: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద మంగళవారం విండోలకు టార్పాలిన్ కవర్లను ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో విండో సూపర్‌వైజర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం



దోమకొండ: మండల కేంద్రమైన దోమకొండలో మంగళవారం బీటి రోడ్డు పనులను జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ ప్రారంభించారు. పనుల కోసం రూ. 38 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శారద, సర్పంచ్ అంజలి,శివరాంమందిర్ ఆలయ కమిటీ చైర్మన్ రాజు, పంచాయతీరాజ్ ఏఈ సురేందర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి



రాజంపేట: మహిళా సంఘ సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలని డీపీఎం రమేష్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక ఐకేపీ భవనంలో ఏర్పాటు చేసిన మండల సమాఖ్య కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సాయిలు, సీసీలు, తదిత రులు పాల్గొన్నారు.

రైతులకు మజ్జిగ ప్యాకెట్లు



లింగంపేట: మండలంలోని బాణాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు, హమాలీలకు మేము సైతం మై విలేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు మంగళవారం పంపిణీ చేశారు. వారం రోజులుగా ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు రాయిని సాయిలు, అశోక్, రవికుమార్, ఎర్రం సాయిలు, హరిసత్యం, లచ్చగౌడ్, గోపాల్, దర్శన్, ఎంబరి సాయిలు, రవి తెలిపారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

భిక్కనూరు: భిక్కనూరు సిద్ధరామేశ్వరాలయం అభివృద్ధికి బస్వాపూర్ గ్రామానికి చెందిన మల్లేశ్ విజయచందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, యాదవరెడ్డి రూ. 51 వేలు విరాళం అందజేశారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

- ఫలించిన జేపీఎస్‌ల కృషి
- క్రమబద్ధీకరణ నిర్ణయంతో జిల్లా వ్యాప్తంగా సంబరాలు



నిజాంసాగర్‌లో..



పెద్దకొడప్‌గల్‌లో..



బిచ్కుందలో..

సాక్షి, నెట్‌వర్క్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల (జేపీఎస్) సర్వీసును క్రమబద్ధీకరించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంతో జిల్లా వ్యాప్తంగా జేపీఎస్‌లు మంగళవారం సీఎం కేసీఆర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎంపీఓలను కలిసి సంబరాలు చేసుకున్నారు. వారి సర్వీసు క్రమబద్ధీకరణకు విధివిధానాలను ఖరారు చేయాలని, పనితీరును మదింపు చేసేందుకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో కమిటీలు వేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ముఖ్య కార్యదర్శులను సీఎం ఆదేశించిన విషయం తెలిసిందే. ఇందుకు కృషి చేసిన జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. సర్వీసు క్రమబద్ధీకరించాలని ఇటీవల జేపీఎస్‌లు సమ్మె చేసిన విషయం తెలిసిందే.



బాన్సువాడలో సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న జేపీఎస్‌లు



రాజంపేటలో..



నాగిరెడ్డిపేటలో..



ఎల్లారెడ్డిలో..



లింగంపేటలో..

చెరుకు రైతులకు అండగా ఉంటాం



దోమకొండ: చెరుకు ఎక్కువగా సాగు చేయడంతో పాటు రైతుల అభివృద్ధికి అండగా ఉంటామని సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య అన్నారు. దోమకొండలో మంగళవారం రెడ్డి సంఘం ప్రతినిధులు ఆయనను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంట డబ్బులు రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, రెడ్డి సంఘం ప్రతినిధులు పెద్దిరెడ్డి సిద్దారెడ్డి, మన్నె మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, అనంతరెడ్డి, శంకర్‌రెడ్డి, బసిరెడ్డి, నారాయణరెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు.

రజకులకు ప్రమాద బీమా కల్పించాలి

ఎల్లారెడ్డి: రజకులకు ప్రభుత్వం రూ. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ రజక సంఘం రాష్ట్ర నాయకులు గోపి, జిల్లా నాయకులు శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డిలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రజకులు కాలువలు, చెరువులో పడి ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు రాజు, సాయిబాబా పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు పుస్తకం ఉపయుక్తం

కామారెడ్డి టౌన్ : పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు సామాజిక ఆర్థిక ముఖ చిత్రం పుస్తకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2023 పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఈ పుస్తకం రాష్ట్ర సామాజిక ఆర్థిక స్థితిగతులు, ప్రభుత్వ విధానాలు, పథకాలు, వాటి పనితీరును తెలుసుకోవచ్చన్నారు. 311 పేజీలు ఉన్న ఈ పుస్తకం ధర రూ.150 ఉందన్నారు. పుస్తకం కోసం కలెక్టరేట్‌లోని సీపీవో ఆఫీసులో పొందవచ్చన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

సీపీవో రాజారాం, డీఆర్‌డీవో సాయన్న సాయన్న, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, పశు సంవర్ధక అధికారి సింహరావ్ పాల్గొన్నారు.

కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి



విద్యార్థులకు జ్ఞాపికలను అందజేస్తున్న మున్నూరుకాపు పటేల్ సంఘం నాయకులు

నాగిరెడ్డిపేట: పదోతరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచిన పలువురు విద్యార్థులను మున్నూరుకాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించి జ్ఞాపికను అందజేశారు. మాల్తుమ్మెద రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీపీ రాజ్‌దాస్, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కష్టపడి చదివి భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ధరావత్ కైలాష్, నాయికోటి కృష్ణ, మనోజ్, గాయత్రి, మహేందర్, భవాని, భానుచందర్, తేజదీప్ పటేల్ సన్మానం పొందిన వారిలో ఉన్నారు. సంఘం అధ్యక్షుడు పండరి, మాల్తుమ్మెద ఎంపీటీసీ నారాయణ, ఉపసర్పంచ్ రామకిష్టయ్య, గోలిలింగాల సర్పంచ్ మురళీ, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సిద్ధయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

పారిశుధ్యం లోపిస్తే చర్యలు

పిట్లం: పారిశుధ్య పనులు లోపిస్తే చర్యలు తీసుకుంటామని పిట్లం పంచాయతీ కార్యదర్శి యాదగిరి సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం ఆయన పిట్లంలోని శాంతినగర్, ఆటోనగర్ కాలనీలలో సిబ్బందితో డ్రెయినేజీలను శుభ్రం చేయించారు.

నిజాంసాగర్(జుక్కల్): గ్రామ పంచాయతీల్లో సంపూర్ణ పారిశుధ్య పనులు చేపట్టామని జుక్కల్ ఎంపీడీవో నరేశ్ అన్నారు. మంగళవారం జుక్కల్, పెద్ద ఎడ్గి, బిజ్జల్‌వాడి గ్రామాల్లో పల్లెప్రగతి పనులను ఆయన పరిశీలించారు.

పెద్దకొడప్‌గల్: పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా అన్ని గ్రామాల్లో పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని ఎంపీవో సూర్యకాంత్ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని పోచారం గ్రామంలో చేపట్టాల్సిన పారిశుధ్య పనులపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ కమిటీ నియామకం



గాంధారి: రాంలక్ష్మన్‌పల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా కాట్రోత్ శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా లకావత్ రవీందర్, కార్యదర్శిగా కాట్రోత్ రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లకావత్ మోతిరామ్ ఎన్నికయ్యారు.

అంబేడ్కర్ యువజన సంఘం..

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం గ్రామంలో అంబేడ్కర్ యువజన సంఘాన్ని ఎన్నుకున్నట్లు డివిజన్ సంఘం నాయకుడు బిట్ల సురేందర్ తెలిపారు. గ్రామ సంఘం అధ్యక్షుడిగా ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా పద్మారావు, కార్యదర్శిగా సాయిబాబా, కోశాధికారిగా ప్రవీణ్ ఎన్నికయ్యారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

కామారెడ్డి టౌన్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో జరిగిన కార్మికుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో శానిటేషన్, ఇతర విభాగాల్లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పి. బాలరాజ్, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎల్. దశరథ్, కార్మికులు స్వరూప, పద్మ, సునీత, బైరమ్మ, ఫాతిమా, నర్సవ్వ, వెంకటలక్ష్మి, జమున, రఫీక్, సిద్ధిరాములు, వీరేందర్, సందీప్, బిక్షపతి, గంగాధర్, రాజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు

ఉపాధి పనులు పరిశీలన



నిజాంసాగర్ (జుక్కల్): జుక్కల్, పెద్దఎడ్గి, బిజ్జల్‌వాడి గ్రామాల్లో చేపట్టిన ఉపాధి పనులు మంగళవారం జుక్కల్ ఎంపీడీవో నరేశ్, ఎంపీవో యాదగిరి పరిశీలించారు. కొలతల ప్రకారం పనులు చేస్తే కూలీ గిట్టు బాటు అవుతుందని కూలీలకు ఆయన సూచించారు. కూలీలకు కావాల్సిన వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు.

వివాహిత అదృశ్యం

దోమకొండ: మండలంలోని లింగుపల్లి గ్రామానికి చెందిన చాకలి రాజేశ్వరి (38) అనే వివాహిత అదృశ్యమైనట్లు ఆమె భర్త చాకలి పోచయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై సుబ్రమణ్యాచారి తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

దొంగిలించిన వస్తువులు కొనుగోలు చేస్తే నేరం



వ్యాపారులతో మాట్లాడుతున్న ఎస్సై శంకర్

లింగంపేట: దొంగిలించిన పాత సామాను కొనుగోలు చేస్తే నేరం అని ఎస్సై శంకర్ తెలిపారు. మంగళవారం లింగంపేటలో పాత ఇనుప సామాను దుకాణ యజమానులకు అవగాహన కల్పించారు. అలాంటి వస్తులను విక్రయించేందుకు వచ్చిన వారి గురించి సమాచారం ఇవ్వాలని సూచించారు.

సబ్సిడీతో జీలుగ విత్తనాల పంపిణీ



లింగంపేటలో జీలుగ విత్తనాలను పంపిణీ చేస్తున్న సహకార సంఘం చైర్మన్ దేవేందర్‌రెడ్డి



పెద్దకొడప్‌గల్‌లో..



మాల్తుమ్మెదలో..

పెద్దకొడప్‌గల్: సబ్సిడీపై పంపిణీ చేస్తున్న జీలుగ, జనుము విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి సూచించారు. మంగళవారం పెద్దకొడప్‌గల్‌లో ఆయన విత్తనాలు పంపిణీ చేశారు. ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, సొసైటీ కార్యదర్శి సందీప్ కుమార్ పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: మండలంలోని మాల్తుమ్మెద సొసైటీలో 65 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. ఎంపీపీ రాజదాస్, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డితో కలిసి సొసైటీ చైర్మన్ నర్సింలు విత్తనాలను పంపిణీ ప్రారంభించారు. జీలుగ విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార్ కార్డు, పట్టాపాసుపుస్తకం జిరాక్స్‌లతో సంబంధిత ఏఈవోలను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గోలిలింగాల సర్పంచ్ మురళీ, సొసైటీ డైరెక్టర్లు సిద్దయ్య, రామకిష్టయ్య, ఏఈవో బబిత, సీఈవో పవన్, నాయకులు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

లింగంపేట: మండల కేంద్రమైన లింగంపేట, శెట్పల్లిసంగారెడ్డి, నల్లమడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సబ్సిడీపై జీలుగ విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్, నల్లమడుగు సొసైటీ చైర్మన్ సుప్పాల రమేశ్, సీఈవోలు సందీప్, మహిపాల్, డైరెక్టర్లు సాయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిగా ప్రారంభానికి నోచుకోని ఆధార్ కేంద్రం

మద్నూర్: మండల కేంద్రమైన మద్నూర్‌లో ఆధార్ సెంటర్ ఏర్పాటు కోసం ఏడాది కిందట ప్రత్యేకంగా షెడ్డు నిర్మించినా ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో కొత్తగా ఆధార్ కార్డులు కావాల్సిన వారు, కార్డుల్లో చేర్పులు, మార్పుల కోసం జుక్కల్, బాన్సువాడ వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. నూతనంగా ఏర్పడిన డోంగ్లీ మండలంలో కూడా ఆధార్ నమోదు కేంద్రం లేదు. మద్నూర్‌లో తహసీల్దార్ కార్యాలయ సమీపంలో అధికారులు హడావుడిగా ఆధార్ కేంద్రం నిర్వహణ ప్రైవేటు వ్యక్తికి అప్పగించారు. రెండు రోజుల్లో ఆధార్ కేంద్రం ప్రారంభం కావాలని ఒత్తిడి తీసుకురావడంతో ఆ వ్యక్తి అప్పటి కప్పుడే రేకుల షెడ్డు ఏర్పాటు చేశాడు. అందులో ల్యాప్‌టాప్, కెమెరా తదితర పరికరాలు అమర్చినా ప్రారంభించేందుకు అధికారులు ముందుకు రావడం లేదు. ఆధార్ కేంద్రం లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, అనుమతులు రాగానే ప్రారంభిస్తామని తహసీల్దార్ అనిల్ తెలిపారు.



మద్నూర్‌లోని ఆధార్ కేంద్రం

ఆధ్యాత్మికం

■ వాసవీ మాతకు ఘనంగా పూజలు



భిక్కనూరు: కన్యాక పరమేశ్వరీదేవి (వాసవీ మాత)కు మండలంలోని జంగంపల్లి గ్రామంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూజలు చేయించారు. వాసవీ మాత పీఠం గ్రామానికి వచ్చిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి వొడి బియ్యం, కట్నకానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా వాసవీ మాత చాలీసాను సామూహికంగా పఠించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కె. శంకర్, ప్రధాన కార్యదర్శి నాగారాజు, మాజీ సర్పంచ్ సిద్ధరాములు, వాసవీ క్లబ్ రీజియన్ చైర్మన్ గందే శ్రీనివాస్, ప్రతినిధులు కొత్త సిద్ధరాములు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

■ బోనాల పండగ



ఎల్లారెడ్డి రూరల్: మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో మంగళవారం బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మ, పెద్దరాజు ఆలయాలకు గ్రామస్తులు బోనాలతో శోభాయాత్ర నిర్వహించి అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

■ రేణుకా ఎల్లమ్మ అమ్మవారికి..

లింగంపేట: మండలంలోని లింగంపల్లి(ఖుర్దు) గ్రామంలో రేణుకా ఎల్లమ్మకు గౌడ కులస్తులు బోనాలు సమర్పించారు. నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయంలో కొన్ని రోజులుగా ప్రత్యేక పూజలు, యజ్ఞం నిర్వహించారు. ఇంటింటికీ బోనాలు అలంకరించుకొని గ్రామంలోని ప్రధాన వీధుల్లో పోతరాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లారు.

■ విగ్రహ ప్రతిష్ఠాపన



పెద్దకొడప్‌గల్: మండలంలోని బేగంపూర్ తండాలో జగదంబ మాత, సంత్ సేవాలాల మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా గణపతి, గో పూజ నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షిప్తం

29వ రోజుకు చేరిన నిరసన దీక్షలు

భిక్కనూరు: ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ వెదజల్లే వ్యర్థ పదార్థాల నుంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే డిమాండ్‌తో కాచాపూర్ వీడీసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం నాటికి 29వ రోజుకు చేరుకున్నాయి. ప్రజల ప్రాణాలను హరించేందుకు కారణమైన ఫ్యాక్టరీని వెంటనే మూసి వేయాలని డిమాండ్ చేశారు. వారికి బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మద్దతు ప్రకటించారు.

27న యోగా సన్నాహక కార్యక్రమం

కామారెడ్డి అర్బన్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 27న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో యోగా సన్నాహక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యోగా, స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి.రాంరెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ వెళ్లేందుకు ఉచిత బస్సు సౌకర్యం ఉంటుందన్నారు. వివరాలకు 94400 37948 నంబర్‌లో సంప్రదించాలన్నారు. సమావేశంలో యోగాచార్యులు అంజయ్యగుప్తా, అంజయ్య, రఘుకుమార్, లక్ష్మీపతియాదవ్, అమేటి జగదీశ్వర్, రాములు యాదవ్ పాల్గొన్నారు.

అడవిని తలపిస్తున్న పల్లె ప్రకృతి వనం

సదాశివనగర్: మండల కేంద్రంలోని పల్లెప్రకృతి వనం, అవెన్యూ ప్లాంటేషన్, ఈత వనాన్ని సీఎం క్యాంప్ కార్యాలయ సిబ్బంది మంగళవారం పరిశీలించి డ్రోన్‌తో పరిసర ప్రాంతాలను షూట్ చేశారు. పల్లె ప్రకృతి వనం అడవిని తలపిస్తోందని వారు కితాబు ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంకాయల రవి, ఎంపీటీసీ బీరయ్య పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

మాచారెడ్డి: కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అక్కపూర్ సర్పంచ్ గడ్డం మమత అన్నారు. మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లయ్య, ఎంపీటీసీ లత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్‌చంద్ర, నాయకులు కిషన్, శ్రీనివాస్, విజయరెడ్డి, బట్ట ఎల్లయ్య, యుగందర్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి కృషి చేయాలి

భిక్కనూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల అభ్యున్నతికి కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టిగిని శంకర్ డిమాండ్ చేశారు. దళితులను ఓటు బ్యాంక్‌గానే చూస్తున్నాయే తప్పా వారి అభ్యున్నతికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపతి, ఉపాధ్యక్షులు రమేశ్, సంజీవులు పాల్గొన్నారు.

జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

లింగంపేట: మండలంలోని ముంబోజీపేట, కంచుమల్, కొండాపూర్ గ్రామాల్లో మంగళవారం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని లింగంపేట సింగిల్ విండో చైర్మన్ దేవెందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జొన్నలు పండించిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు సురేందర్, సాయిలు, సీఈవో సందీప్, సాయాగౌడ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

